GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : ఆదివారం-జనవరి 07-2024 పేజీలు : 3

బాలల గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యం

టీ మీడియా, జనవరి 6, మధ్యప్రదేశ్ :

గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలకు చెందిన 26 మంది బాలికలు భోపాల్‌లోని అక్రమంగా నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్ నుండి అదృశ్యమయ్యారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ ప్రియాంక్ కనుంగో.. భోపాల్ శివార్లలోని పర్వాలియా ప్రాంతంలోని ఆంచల్ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించినప్పుడు ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. షెల్టర్ హోమ్ రిజిస్టర్‌ను పరిశీలించిన తరువాత, కనుంగో అందులో 68 మంది బాలికల ఎంట్రీలు ఉన్నాయని, అయితే వారిలో 26 మంది కనిపించడం లేదని గుర్తించారు. అదృశ్యమైన బాలికల గురించి షెల్టర్ హోమ్ డైరెక్టర్ అనిల్ మాథ్యూను ప్రశ్నించగా.. ఆయన పొంతన లేని సమాధానలు చెప్పడంతో.. అనుమానం వచ్చిన అధికారి.. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో బాలికల హాస్టల్‌లో అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. అసలు షెల్టర్ హౌంను అక్రమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ విషయం గురించి తెలుసుకున్న గవర్నర్.. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వ సీఎస్‌కు నోటీసులు పంపినట్లు తెలిపారు. ఇక షెల్టర్ హౌంలోని మిగతా పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పజెప్పారు.

పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ - 2050

- హైదరాబాద్ తరహా రాష్ట్రమంతటా అభివృద్ధి
- కొత్తగా ఫార్మా విలేజీలు
- అన్ని రంగాల పరిశ్రమలకు ప్రోత్సహం
- సీఐఐ ప్రతినిధులతో సమావేశంలో సీఎం

మాది ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం

టీ మీడియా, జనవరి 6, హైద్రాబాద్ బ్యూరో :

2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సెక్రటేరియట్లో భారత పారిశ్రామిక సమాఖ్య (సీఐఐ) ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే, 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి.. పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందని సీఎం అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకంతకు విలువ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా, తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని అన్నారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం కూడా ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్ గా, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్ గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్ గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఓఆర్ఆర్ పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని, వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని డెవెలప్ చేసే ప్రణాళికలను తమ ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు.

జహీరాబాద్ లో ఐటీ, ఫార్మా, హెల్త్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్ లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

ఎన్నికలు, రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదనే అపోహాలు అవసరం లేదని,

ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను ఆఫీసు లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తమతోనూ, ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు.

రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, గత ప్రభుత్వం తరహాలో వీరిని తాము భారంగా భావించటం లేదని అన్నారు. వీరందరినీపరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను

మిగతా 3లో

నారాయణ కాలేజీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- 250 మంది విద్యార్థినులకు అస్వస్థత

టీ మీడియా, జనవరి 6, హైదరాబాద్:

నారాయణ కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. మల్లంపేట్ ఓ ఆర్ ఆర్ బ్రాంచ్ గర్ల్స్ క్యాంపస్‌లో ఫుడ్ పాయిజన్ కారణంగా ఏకంగా 250 విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలం చెల్లిన పదార్థాలను ఉపయోగిస్తూ ఆహారం వండుతున్నారని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు, మంచినీరు సైతం పరిశుభ్రంగా ఉండటంలేదని, వంటశాల అపరిశుభ్రంగా ఉంటోందని, ఆహారం విషయంలో కానీ, శుభ్రత విషయంలో కానీ నాణ్యత పాటించడంలేదని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయిన 200 మంది విద్యార్థినిలను కళాశాల యాజమాన్యం ఇంటికి పంపించివేసింది. కళాశాలలో 2 వేలమందికి పైగా విద్యార్థినిలు ఉండటంతో వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో ఫీజులు వసూలు చేసి పిల్లల ఆరోగ్యాన్ని గాలికొదిలేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. కళాశాల నిర్వాహకులు, అధికారులు హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

టిడిపికి రాజీనామా చేస్తా : ఎంపీ కేశినేని నాని

టీ మీడియా, జనవరి 6,అమరావతి :

త్వరలోనే టిడిపికి రాజీనామా చేయనున్నట్టు విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "టిడిపికి త్వరలో రాజీనామా చేస్తున్నాను..లోక సభ స్పీకర్ అనుమతి కోరాను.. స్పీకర్ అపాయింట్మెంట్ ఇస్తే అప్పుడు వెళ్లి ఎంపీ పదవికి రాజీనామా చేస్తా.. తర్వాత తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తా" అని వెల్లడించారు. ఎంపీ పదవికి, పార్టీకి రాజీనామా చేసి అనుచరులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని కేశినేని నాని తెలిపారు.

ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను తొలగించలేరు

- ఎమ్మెల్యే హరీష్ రావు

టీ మీడియా, జనవరి6, పెద్దపల్లి బ్యూరో :

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్ల మెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి లో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారనివెల్లడించారు.ప్రజలగుండెల్లో ఉన్న కేసీఆర్‌ను తొలగించలేరని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల పై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తల పై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీ స్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం లో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేద'ని అన్నారు. ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతు బంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపో యామని అన్నారు.

ఓటమి స్పీడ్ బ్రేకర్ లాంటిది.. అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

మొన్నటి ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదని అన్నారు. తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం, సత్తా ఏమిటో చూపిద్దామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకు నేందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ముందు ముందు మంచి రోజులు వస్తాయని అన్నారు .

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వైఎస్ షర్మిల

- కుమారుడి పెళ్లికి రావాలని ఆహ్వానం

టీ మీడియా, జనవరి 6, హైదరాబాద్ :

ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన ఆమె.. తన తనయుడు నిశ్చితార్థం, పెళ్లికి రావాలని రేవంత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిలకు శాలువా కప్పి సత్కరించారు సీఎం. అనంతరం షర్మిల తన కుమారుడి పెళ్లి పత్రికను రేవంత్ రెడ్డికి అందించారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి, అట్లూరి ప్రియకు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని సీఎం రేవంత్ ను వైఎస్ షర్మిల కోరారు. అలాగే నిశ్చితార్థం కార్యక్రమానికి సైతం రావాలని షర్మిల ఆహ్వానించారు. దీనికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాబోయే వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 18వ తేదీన రాజారెడ్డి, అట్లూరి ప్రియల నిశ్చితార్థం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 17న వివాహం జరగనుంది. దీంతో ప్రస్తుతం తనయుడి పెళ్లి పనుల్లో బిజిబిజీగా గడుపుతున్నారు షర్మిల. పలువురు ప్రముఖులకు వివాహ ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ఇటీవల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి ఆహ్వాన పత్రికను ఉంచి.. తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత తాడే పల్లికి వెళ్లి తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

అంగన్వాడీలపై ఎస్మా

- ప్రభుత్వం ఆదేశాలు జారీ..
- వేతనాల్లోనూ కోత

టీ మీడియా, జనవరి 6, విజయవాడ :

అంగన్వాడీలపై ఏపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది. సమ్మెను నిషేధిస్తూ జీవో జారీ చేసింది. తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు కొన్ని వారాలుగా ఆందోళన తెలుపుతున్న విషయం తెలిసిందే. వారితో పలుసార్లు జరిపిన చర్చలు విఫలమయ్యాయి.దీంతో ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది. అంగన్వాడీలను అత్యవసర సేవల కిందకు తీసుకొస్తూ సర్కారు జీవో నంబరు2 జారీ చేసింది. ఆరు నెలల పాటు నిరసనలను నిషేధించింది. సమ్మె చేసిన కాలానికి వేతనంలో కోత విధిస్తున్నట్లు వివరించింది. అంగన్వాడీల వేతనంలోనూ ప్రభుత్వం రూ.3 వేల చొప్పున కోత విధించింది.

ఎస్మా అంటే ఏంటి?

అత్యవసర సర్వీసుల్లో ఉండే ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడం, సర్వీసులకు విఘాతం కలిగించేలా సమ్మె చేస్తే ఎస్మా ప్రయోగించే అధికారం సర్కారుకు ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రయోగించే ఈ ఎస్మా చట్టం ఆరు నెలలపాటు అమల్లో ఉంటుంది.అంతేకాదు, ప్రభుత్వాం దాన్ని మరింత పొడిగించే అవకాశాలు ఉంటాయి. ఉద్యోగుల సస్పెన్షన్‌తో పాటు డిస్మిస్, జరిమానా, జైలు శిక్ష విధించే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. ఎస్మాను ఉల్లంఘించే పనులు చేస్తే పోలీసులు వారంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు.

కొడుకు గుండెపోటుతో మరణం..

వార్త విన్న తల్లి మృతి. కుటుంబంలో తీవ్ర విషాదం

టీ మీడియా,జనవరి 6, మెదక్ :

కరోనా వెలుగులోకి వచ్చిన తరవాత వయసుతో సంబంధం లేకుండా అనేక మంది అకస్మాత్తుగా గుండెపోటుతో మరణిస్తున్నారు. చిన్న, పెద్ద మరణిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరిగిపోతోంది. తాజాగా తల్లి, కొడుకు ఏకకాలంలో గుండెపోటుతో మరణించడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. తన కళ్ళ ముందు కొడుకుకి గుండెపోటు వచ్చి మరణించడంతో, ఆ బాధను తట్టుకోలేక తల్లి కూడా గుండెపోటుతో చనిపోయింది.. తల్లి, కొడుకు ఒకే రోజు గుండెపోటుతో చనిపోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి..వివరాల్లోకి వెళ్తే..

మెదక్ జిల్లా హవేలి ఘణపూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలో తల్లి, కొడుకు గుండెనొప్పితో మృతి చెందారు.. కుచన్ పల్లి గ్రామానికి చెందిన వీరప్ప గారి నర్సా గౌడ్ వయసు(39) సంవత్సరాలు.. ఇతని వృత్తి ఆటో డ్రైవర్ ఆటో నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.. ఉదయము నాలుగు గంటలకు చాతిలో నొప్పి వస్తుందని తన భార్యతో చెప్పగా.. వెంటనే హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. కొడుకు మరణించిన విషయం తెలుసుకొని బాధను భరించలేకపోవడంతో ఆమెకు గుండెపోటు వచ్చి మృతి చెందింది. మృతుడు తల్లి బీరప్ప లక్ష్మి వయసు(62) సంవత్సరాలు. నర్సా గౌడ్ భార్య లత(35).. కూతురు ప్రసన్న(15) 9 తరగతి చదువుతుంది. కొడుకు కార్తీక్ గౌడ్(12)7 ఏడవ తరగతి చదువుతున్నాడు. తల్లి, కొడుకు ఓకే రోజు గుండెపోటుతో చనిపోవడంతో కుచన్ పల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ఏమైంది రాయుడు

వైసీపీని వీడుతున్నట్లు ప్రకటన

టీ మీడియా, జనవరి 6, గుంటూరు :

టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు సంచలన ప్రకటన చేశారు. వైసీపీని వీడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కొంతకాలం రాజకీయాల నుంచి దూరంగా ఉండాలనుకుంటున్నట్లు పేర్కొన్నాడు. తదుపరి ఏం చేయబోతున్నది తగిన సమయంలో వెల్లడిస్తాడని రాయుడు తెలిపాడు. జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన రాయుడు 10 రోజుల తిరక్కుండానే.. ఆ పార్టీని వీడటం తీవ్రచర్చనీయాంశమైంది.రాజకీయాలతో తన సెకండ్ ఇన్నింగ్స్ షురూ చేస్తున్నట్లు రాయుడు వారం క్రితం ప్రకటించారు. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరటం ఆనందంగా ఉందన్నారు. మొదటి నుంచి జగన్ మీద మంచి అభిప్రాయం ఉందని.. ఆయన రాగద్వేషాలకు అతీతంగా పారదర్శకంగా పాలన చేస్తున్నారని ప్రశంసించారు. అందుకే ఆయనకు సపోర్ట్‌గా గతంలో ట్వీట్లు పెట్టినట్లు తెలిపారు. అయితే ఈలోపే ఆయన వైసీపీని వీడటం మిస్టరీగా మారింది.గుంటూరు జిల్లాకు చెందిన అంబటి రాయుడు కొంత కాలంగా రాజకీయాల మీద ఆసక్తి కనబరిచారు. ముఖ్యంగా వేసీపీకి అనుకూలంగా వ్యవహరించారు. సీఎం జగన్‌కు మద్దతుగా పలుమార్లు ట్వీట్స్ వేశారు. ఈ క్రమంలోనే కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాయుడుని పార్టీలో చేర్చుకోవటం లాభిస్తుందని వైసీపీ భావించింది. అనుకున్నట్లుగానే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాక.. సీఎం జగన్‌కు కలిశారు రాయుడు. ఆ తర్వాత.. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కలియతిరిగారు. పలు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం డిసెంబర్ 28న తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు గుంటూరు ఎంపీ సీటు ఇస్తారని ప్రచారం జరిగింది. ఎంపీ సీటు పైన రాయుడుకు హామి ఇవ్వలేదా..? ఆయన అసెంబ్లీకి వెళ్లాలనుకున్నారా..? అందుకు వైసీపీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదా..? త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానంటూ ట్వీట్ చేయడం వెనుక అర్థం ఏంటి..? వేరే పార్టీలో చేరే ఉద్దేశంలో రాయుడు ఉన్నారా..? కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటంతో జనసేనలోకి వెళ్తారా..?. ఈ ప్రశ్నలన్నింటికి రాయుడే సమాధానం చెప్పాలి.

రామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షింతల పంపిణి

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 13వార్డులో కౌన్సిలర్ పుట్టపాకల.మహేష్ అధ్వర్యములో రామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన అక్షింతలు ఇంటింటికి పంచడం జరిగింది.అదే విధంగా 22వార్డ్ నందు రామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన అక్షింతలు మాజీ కౌన్సిలర్. నందిమల్ల.శారద భక్తి ప్రపత్తులతో దర్శించుకున్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.సరిత, రఘు, సంద.రమేష్,మోహన్ కుమార్, ఎర్ర శేఖర్,దశరథ, చంద్రమౌళి పాల్గొన్నారు.

అంధుల కళ్ళల్లో వెలుగులు నింపిన ప్రధాత లూయీ బ్రెయిలీ

- వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

ఒక టీచర్, ఒక పెన్ను, ఒక పుస్తకం ఈ ప్రపంచాన్ని మార్చేయగలదు. చదువు చిన్నారి ప్రపంచానికి ఆయుధం అని లలితా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రుక్మేందర్ అన్నారు. లలితా పబ్లిక్ స్కూల్ లో లూయీ బ్రెయిలీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిన్నారులు లూయీ బ్రెయిలీ జీవిత చరిత్రను ఆడియో విజువల్ ద్వారా జ్ఞానాన్ని పంచుకోవటం జరిగింది. చిన్నారులు ఉపన్యాసాలు ఇవ్వటం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ చూపులేని వారు విద్యను అభ్యసించడం కోసం బ్రెయిలీ లిపి ని కనిపెట్టి అంధుల కళ్ళల్లో వెలుగులు నింపిన ప్రధాత, కళ్ళు లేని వారి కన్నీళ్లు తుడిచారు. అంధకారం తొలగించి అక్షర జ్ఞానం అందించారు .అంధుల తలరాత మార్చిన ఓ విధాత లూయీ బ్రెయిలీ అని, మహానీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది చదువుతో ఉన్నతంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు ఛలో పార్లమెంట్

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వనపర్తి జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ హాజరై మాట్లాడుతూ దేశంలో విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధా నాన్ని రద్దు చేయాలని ఈ నెల12న దేశవ్యా ప్తంగా ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావాజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తుందన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి,జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్,విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దు బారుస్తున్నారని అన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు. అనంతరం "చలో పార్లమెంటు" పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది,జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, మల్లేష్, నంద కిషోర్,ప్రవీణ్, లక్ష్మణ్ తదితులున్నారు.

ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణి

టీ మీడియా, జనవరి 6, గోదావరిఖని :

అయోధ్య నుండి లింగాపూర్ గ్రామానికి రాముల వారి అక్షింతలు శుక్రవారం సాయంత్రం హిందువాహిని ఆధ్వర్యంలో అయోధ్య లో బాల రాముని చెంత పూజింపబడ్డ అక్షింతలు లింగాపూర్ గ్రామానికి తీసుకువచ్చి శోభాయాత్ర గా మహిళలు మంగళ హారతులతో మంగళ వాయిద్యాలతో ఇంటింటికి అక్షింతలు పంపిని చేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి కొబ్బరికాయ కొట్టి స్వాగతం పలికారు. హిందువాహిని నాయకులు పొన్నం చైతన్య,కందుల సంతోష్,గ్రామ పెద్దలు కందుల నారాయణ, నిమ్మరాజుల రజిని,అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 15వ వార్డులోని పాత యూకో బ్యాంక్ వీధిలో 24 లక్షలు హెచ్డిఎఫ్ ఫండ్ సిసి రోడ్డు డ్రైనేజ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ధన్యవాదములు తెలియ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, 15వ వార్డ్ కౌన్సిలర్ బండారు కృష్ణ, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, కంచ రవి, శర్వానంద్, సమద్ తిరుమల, స్టార్ రహీం, ఎన్ఐసి కృష్ణ, యుగంధర్ రెడ్డి, మున్నూరు సురేందర్, ముంతా మణ్యం, సయ్యద్ ఇంతియాస్, బండారు భరత్, సయ్యద్ ఇలియాస్, నరసింహ, రామచందర్, ఖాదర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

టీ ప్యాలెస్ ను ప్రారంభించిన రామకృష్ణుడు

టీ మీడియా, జనవరి 6, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె మెట్ట రాధా కాంప్లెక్స్ నందు టీ ప్యాలెస్ ను శనివారం గోపవరం సొసైటీ చైర్మన్ వి. రామకృష్ణుడు ప్రారంభించారు. నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు నాణ్యమైన టీ ఇవ్వాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా టీ ప్యాలెస్ నిర్వాహకులను కోరారు. రామకృష్ణుడును సాదరంగా ఆహ్వానించారు.అనంతరం టీ ప్యాలెస్ యజమానులు డి. వెంకటస్వామి,పి.మన్సూర్ అలీ ఖాన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోండి

- కౌన్సిలర్ రాముడు యాదవ్

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని.7వ వార్డుకౌన్సిలర్ రాముడు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండి.ఖాదర్ బాషా, రెడ్డి సత్యం, అన్నారు. శనివారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు ఆర్పీ, అంగన్వాడి,ఆశ, మున్సిపాలిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపై బీఆర్ఎస్ ఆశలు వదులుకోవల్సిందేనా

- రెండు ఎమ్మెల్సీలు కాంగ్రెస్?కి ఎలా సాధ్యం

టీ మీడియా, జనవరి 6,హైద్రాబాద్ :

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో జరగాల్సిన ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జనవరి 29న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే గతంలో వీరిద్దరూ ఒకేసారి ఎమ్మెల్సీగా నామినేట్ కానందున ఒకే రోజు వేరువేరుగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది ఎన్నికల కమిషన్. ఎన్నికల నిబంధనల ప్రకారం రెండు సార్లు ఎన్నికలు జరిగితే ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా రెండు సార్లు ఓటు హక్కును వినియోగించుకోవల్సి ఉంటుంది. ప్రస్తుతం కాంగ్రెస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య 64.ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో అభ్యర్థిగా నిలిచి విజయం సాధించాలంటే కనీసం 40 ఎమ్మెల్యేల ఓట్లు అవసరం అవుతాయి. ఒకేసారి రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం వల్ల కాంగ్రెస్ ఒకరినే ఎమ్మెల్సీగా గెలుచుకోగలుగుతుంది. బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతుతో ఒక ఎమ్మెల్సీని సాధించగలుగుతుంది. అయితే తాజాగా ఏర్పడిన పరిణామాల వల్ల రెండు ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడటం ఖాయంగా కనిపిస్తోంది. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న వారు మరో సారి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయనున్నారు. జనవరి 29న రెండు సార్లు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రెండు సార్లు ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ఇద్దరు ఎమ్మెల్సీలను గెలుచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ టెక్నికల్ అంశం ద్వారా కాంగ్రెస్?లో ఆశావాహులకు అవకాశం అందినట్లైంది.

ఫార్ములా-ఈ రేస్ రద్దు.. కేటీఆర్ ఆగ్రహం

టీ మీడియా, జనవరి 6, హైదరాబాద్

వచ్చేనెల 10న జరగాల్సిన ఫార్ములా-ఈ రేస్ రద్దయింది. ఈ విషయాన్నిఎఫ్ ఐ ఎ ఫార్ములా-ఈ వెల్లడించింది. ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘనపై మున్సిపల్ శాఖకు నోటీస్ ఇస్తామని ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులు చెప్పారు.ఫార్ములా ఈ రేస్ రద్దుపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడుతూ ట్వీట్ చేశారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇటువంటి ఈవెంట్‌లు నిర్వహిస్తే ప్రపంచ వ్యాప్తంగా మన నగర, దేశ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని చెప్పారు.హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా చూపడానికి ఈవీ ఔత్సాహికులు, తయారీదారులు, స్టార్టప్‌లను ఆకర్షిస్తూ గత కేసీఆర్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్‌ను కొన్ని నెలల క్రితం చక్కగా వాడుకుందని చెప్పారు.ఇప్పుడు ఈ ఈవెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించలేకపోతోందని అన్నారు. గతంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఈవెంట్‌కి మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే.

నత్త నడకన సాగుతున్న రోడ్డు వెడల్పు పనులు

- పనులు ప్రారంభం చేయండి
- అధికారులకు ఐక్యవేదిక డిమాండ్

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా ఆగిన రోడ్డు వెడల్పు పనులు ఇబ్బందుల్లో ప్రజలు వాహనదారులు దుకాణదారులు. వెంటనే పనులు ప్రారంభం చేయాలని అధికారులకు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.శనివారం రామాలయం నుండి పాత బజార్ వరకు పర్యటించిన ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కష్ట సాధ్యమైన రోడ్డు వెడల్పు పని నత్త నడక సాగుతూ,మొన్న ఎలక్షన్ కోడ్ వరకు సాగిందని ఎలక్షన్ కోడ్ అయిపోయి నెలరోజులు కావస్తున్నా ఎక్కడా రోడ్డు పని ముందుకు సాగడం లేదని దీన్ని అలుసుగా తీసుకున్న కొన్ని మతాల దేవాలయాల ప్రహరీలు, వ్యాపారస్తుల షాపుల ముందు నిర్మాణాలు సాగిస్తున్నారని వెంటనే వాటిని తొలగించి రోడ్డు వెడల్పు పని సాఫీగా సాగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అధికారుల ముందు చూపు లేక పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు అక్కడక్కడ షాప్ల ముందు తొలగించిన మెట్లు దాని వలన షాప్ యజమానులు నష్టపోయారు. ఎందుకంటే కూల్చివేతలు చేసిన వెంటనే కాలువల నిర్మాణాలు చేయాలని నెలలు నెలలుగా అలాగే ఉంచితే ప్రజలు యజమానులు నష్టపోతున్నారని, ఇకపై వెనువెంటనే పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇక్కడ ఒక ముఖ్య కారణం ఏమిటంటే పాలిటెక్నిక్ కాలేజీ నుండి కొత్త బస్టాండ్ వరకు కుడివైపున (గంజి వైపు) రోడ్డు మధ్య నుండి 60 ఫీట్లు గవర్నమెంట్ స్థలం ఉందని గతంలో 20 ఫీట్ల స్థలాన్ని వాకబుల్ రోడ్డుగా నిర్ణయించాలని అందువల్ల దాన్ని పరిగణలోకి తీసుకొని రోడ్డు వెడల్పు చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అలాగే పాత యూకో బ్యాంక్ టర్నింగ్ లో విడిచిపెట్టిన రోడ్డును కన్యకా పరమేశ్వరి టెంపుల్ దగ్గర అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని, రామ టాకీస్ దగ్గర రోడ్డు వెంటనే పూర్తి చేయాలని, అక్కడ దుమ్ముతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఐక్యవేదిక పేర్కొంది.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టీజేఎస్ ప్రధాన కార్యదర్శి షఫీ, శివకుమార్, బాలు, రామకృష్ణ, రమేష్, యుగంధర్, పాండు, షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏదుల రిజర్వాయర్ పై ఎమ్మెల్యేది అవగాహనా రాహిత్యం

- గట్టు యాదవ్,వాకిటి శ్రీదర్ ఛైర్మెన్, వైస్ ఛైర్మన్

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటి దగ్గర శనివారం విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ రైతులు పచ్చగా ఉంటే కాంగ్రెస్ పార్టీ ఇష్టం లేదు.పార్టీలు మారినంత మాత్రాన ప్రాంత ప్రయోజనాలు మారవు.లక్ష ఎకరాలకు నీళ్ళు ఇచ్చి అపరభగీరతుడుగా నిలిచిన నిరంజన్ రెడ్డి. పాలమూరు, రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్ తెలంగాణకే తలమానికం ఎదుల రిజర్వాయర్ కు 7టి. ఎం.సి నీళ్ళు ఎందుకు అంటారా.ఏదుల ఎందుకోసం కట్టారు ? ఎవరికోసం కట్టారు ? డబ్బుల కోసం కట్టారు అనడం అవివేకం.వనపర్తి నెత్తిన నీళ్ల కుండ ఏదుల రిజర్వాయర్ . ఇది కాంగ్రెస్ పార్టీ మాటలా ? ఎమ్మెల్యే మాటలా ?ఏదుల రిజర్వాయర్ పై ఎమ్మెల్యేది అవగాహనా రాహిత్యం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 12.50 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడానికి సంకల్పించినప్పుడు ఇప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు అప్పుడు మంత్రిగా ఉన్నాడు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అనవసరం అయితే ఆయన ఎందుకు వద్దనలేదు ? ప్రాజెక్టు మొదలయ్యే నార్లాపూర్ వద్ద కూడా ఆయకట్టు రాదు. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉదండాపూర్ ఇలా ప్రాజెక్టు దశలవారీగా ముందుకు పోతుంది. ఏదుల రిజర్వాయర్ ప్రతిపాదనల్లోనే వనపర్తికి నీళ్లు తీసుకునేందుకు అనుకూలంగా ఓటి (ఆఫ్ టెక్ స్ట్రక్చర్/తూము) ఉన్నది. వనపర్తి నియోజకవర్గంలోని డీ8, ఇతర అన్ని అవసరాలకు అనుగుణంగా నీళ్లు తీసుకునే విధంగా అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.ఏదు టీఎంసీల నీళ్లు రిజర్వాయర్ లో ఉండడం మూలంగా చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో అద్భుతంగా భూగర్భజలాలు పెరుగుతాయి.కనీస పరిజ్ఞానం లేకుండా, అక్కసుతో మాట్లాడడం కాదు. తెలియకుంటే తెలుసుకుని మాట్లాడాలి.. తెలివితక్కువగా మాట్లాడొద్దు నిత్యం నిందారోపణలు వేయడమే కార్యక్రమంగా పెట్టుకుంటే అభాసుపాలయ్యేది నువ్వే. మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏదుల రిజర్వాయర్ మీద మాట్లాడిన అవివేకపు మాటలపై సమాధానం చెప్పాలి వివరణ ఇవ్వాలి. శంకుస్థాపన చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ కు మళ్లీ శంకుస్థాపనలు చేయడం గల్లీలో చెల్లికి పెళ్లి జరగాలి మళ్లీ మళ్లీ అన్నట్లు ఉంది. ఎక్కడికి పోయినా ఆధారాలు లేని ఆరోపణలతో కాలం సాగదీయడం మాని చివరిదశలో ఉన్న అభివృద్ధి పనులు సంపూర్ణమయ్యేలా చూస్తే మంచిది అన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, పాకనాటి కృష్ణ, కంచె.రవి, సమద్,నాయకులు కోళ్ల వెంకటేష్, జాతృ నాయక్, నందిమల్ల.అశోక్, తిరుమల్, కృష్ణ,శారవంద, స్టార్.రహీమ్,పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ బుక్కయిన ట్రాఫిక్ ఎస్సై..

- సస్పెండ్ చేసిన సీపీ

టీ మీడియా, జనవరి 6, హనుమ కొండ :

రాష్ట్రమంతటా పెండింగ్ ట్రాఫిక్ చాలాన్స్ స్పెషల్ డ్రైవ్ జరుగుతుంటే.. ఆ ట్రాఫిక్ ఎస్సై మాత్రం తన కలెక్షన్ల స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాడు. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకుల నుండి లంచం తీసుకున్న ఆ ట్రాఫిక్ ఎస్సై అడ్డంగా దొరికిపోయాడు. అతను లంచం తీసుకుంటున్న వీడియో పోలీస్ కమిషనర్ దృష్టికి చేరడంతో వారి పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ సంఘటన హనుమకొండలో జరిగింది. హనుమకొండ ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న డేవిడ్ దర్జాగా లంచం తీసుకుంటూ ఒక వీడియోకిదొరికిపోయాడు.హనుమకొండలోని ములుగు రోడ్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆ మార్గంలో ఇద్దరు యువకులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైక్ నడుపుతున్నారు. కానిస్టేబుల్ వారిని పట్టుకొని సదరు ఎస్సై వద్దకు తీసుకొచ్చాడు. వారి పై చర్య తీసుకొని బుద్ధి చెప్పాల్సిన ఎస్సై లంచానికి కక్కుర్తి పడ్డాడు. వాహనదారుడి నుంచి లంచం తీసుకుంటుండగా అక్కడే బిల్డింగ్ పైన ఉన్న ఓ వ్యక్తి ఈ వ్యవహారం మొత్తం తన సెల్ ఫోన్?లో షఉట్ చేశాడు. లంచం తీసుకుంటున్న వీడియో సిటీ పోలీస్ కమిషనర్ దృష్టికి చేరడంతో ట్రాఫిక్ ఎస్సై డేవిడ్?ను సస్పెండ్ చేస్తు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ లంచాల వ్యవహారంలో అతనికి సహరించిన కానిస్టేబుల్స్ పై కూడా విచారణ చేపట్టారు.

తిరువూరు సభకు కేశినేని నానిని ఆహ్వానించాం

- కేశినేని చిన్ని

టీ మీడియా, జనవరి 6, విజయవాడ :

తెలుగుదేశం పార్టీ అధిష్టానంపై నిరసన గళం వినిపించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నానిని తిరువూరు సభకు ఆహ్వానించారు.కృష్ణా జిల్లాలో రేపు తిరువూరులో జరిగే తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నానిని ఆహ్వానించామని ఆయన తమ్ముడు, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. శనివారం ఆయన 10 టీవీతో మాట్లాడుతూ.. కేశినేని నాని తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నారని, ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు గౌరవిస్తామని.. మిగతా అంశాలు ఏవీ తనకు సంబంధం లేదన్నారు. కాగా, రానున్న ఎన్నికల్లో విజయవాడ ఎంపీ టిక్కెట్ ఇచ్చేందుకు చంద్రబాబు నిరాకరించడంతో టీడీపీకి రాజీనామా చేయనున్నట్టు కేశినేని నాని ఇప్పటికే ప్రకటించారు. లోక్ సభ సభ్యత్వాన్ని కూడా వదులుకుంటానని కూడా తెలిపారు. లక్ష మందితో తిరువూరు సభ హోరెత్తబోతోందని, జనసేన నుంచి కూడా భారీ ఎత్తున ఈ సభకు హాజరవుతున్నారని కేశినేని చిన్ని అన్నారు. ఎన్నికల సమయపిస్తున్న సమయంలో విజయవాడ పార్లమెంటు పరిధిలో తిరువూరులో జరిగే మొట్టమొదటి రాజకీయ బహిరంగ సభ ఇదని, తెలుగుదేశం జనసేన శ్రేణులు ఈ సభ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయని చెప్పారు. తిరువూరు సభను విజయవంతం చేయాలని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలను కోరారు.

తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

టీ మీడియా, జనవరి 6, పెద్దపల్లి:

తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్, ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎలిగేటి వెంకటేశం. ప్రధాన కార్యదర్శిగా ఈ శ్రీనివాస్(ముట్టరం కాలేజ్) ట్రెజరర్ గా నరేష్(గోదావరిఖని), వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేవేందర్(ధర్మారం కాలేజ్). వైస్ ప్రెసిడెంట్గా రామకృష్ణ(రామగుండం కళాశాల), జాయింట్ సక్రటరీ రమేష్ (జులపల్లీ కాలేజ్), లేడీ సెక్రటరీ గూడ అశ్విని(పెద్దపల్లి బాలికల కళాశాల) సెక్రటరీ అర్ శ్రావణి (రామగుండం) ఇసి మెంబర్ ఎం వనిత (జూపల్లి కాలేజ్). ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుఎలిగేటి వెంకటేశం మరియు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల అభ్యున్నతి కోసం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల మరియు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు.

సెలవుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు

- ఐదు రోజులు ఐసొలేషన్‌లో ఉండాలి
- మహారాష్ట్ర

టీ మీడియా, జనవరి 6, ముంబై:

కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం మరింతగా అప్రమత్తమైంది. క్రిస్మస్, నూతన సంవత్సరం సెలవుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి తిరిగి వచ్చిన ప్రజలు తప్పనిసరిగా ఐదు రోజులు ఇంట్లోనే ఐసొలేషన్‌లో ఉండాలని ఆదేశించింది. డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ నేతృత్వంలోని మహారాష్ట్ర కోవిడ్ టాస్క్‌ఫోర్స్ సమీక్షా సమావేశం శనివారం జరిగింది. రాష్ట్రంలో కరోనా కేసుల వ్యాప్తిని నివారించడానికి రానున్న 15 రోజులు అత్యంత కీలకమని కమిటీ అంచనా వేసింది. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులు కరోనా పరీక్షలు చేయించుకోవాలని టాస్క్‌ఫోర్స్ సూచించింది. ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకపోతే హోమ్ ఐసోలేషన్ సరిపోతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. కాగా, కరోనా లక్షణాలున్న వ్యక్తులు తప్పనిసరిగా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలని మహారాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రాపిడ్ యాంటిజెన్ టెస్ట్ (ఆర్ఏటీ) లో నెగిటివ్ వచ్చినప్పటికీ ఇంకా లక్షణాలుంటే ఆర్టీపీసీఆర్ పరీక్ష తప్పనిసరి అని టాస్క్‌ఫోర్స్ సూచించిందన్నారు. మరోవైపు మహారాష్ట్రలో శుక్రవారం నాటికి కొత్తగా 129 కరోనా కేసులు నమోదయ్యాయి. ఒక్క ముంబైలోనే 31 కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 630కు పెరిగింది.

ఆరు గ్యారెంటీలను ఆచరణలోకి తీసుకొస్తాం

- మంత్రి దామోదర రాజనర్సింహ

టీ మీడియా, జనవరి 6, మెదక్ :

తెలంగాణలో ఆరు గ్యారెంటీలను తప్పకుండా ఆచరణలోకి తీసుకొస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శనివారం మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గని మాట్లాడారు. ప్రభుత్వం రూ 10 లక్షలతో

అంగన్వాడీలకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా సంఘీభావం

టీ మీడియా, జనవరి 6, మహానంది:

మహానందిలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు 26 రోజు నిరవధిక సమ్మె చేపట్టారు.శనివారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచడం జరిగిందని గుర్తు చేశారు.సీఎం ఇచ్చిన హామీలను మర్చిపోయి, వారి సమస్యలను గాలికొదిలేశారని, రాబోయేది తెదేపా ప్రభుత్వమేనని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నురి రామలింగారెడ్డి, మహానంది మాజీ దేవస్థానం చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి,సర్పంచ్ అస్లాం భాష, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం

టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :

ప్రజా పాలన చివరి రోజు శనివారం కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణం ఒకటవ వార్డు రాయిగడ్డ లో 28వ తారీకు నుండి శనివారం వరకు ప్రజాపాలన దరఖాస్తులు 762 మొత్తం దరఖాస్తులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసిందని మిగిలిన గ్యారెంటీ ల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లో ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, బోయ మురళి,మండ్ల దేవన్న నాయుడు, భాజపా నాయకులు మండ్ల రాఘవేంద్ర, పోలీస్ వెంకటస్వామి,మోహన్ రాజ్, చుక్క చింటూ, మున్సిపల్ నరేష్ గౌడ్, ఆర్పీలు కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సిఅండ్ ఎండిని మర్యాద పూర్వకంగా కలిసిన మద్దెల

టీ మీడియా, జనవరి 6, గోదావరిఖని :

హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి సిఅండ్ ఎండి గా నూతనంగా ఎన్నికైన బలరాం నాయక్ ను శనివారం తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా ఒకటవ కేటగిరి వేతనం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో గత అధికారుల పక్షపాతంతో కార్మికుల జీతాలు కానివ్వండి ఎలాంటి హక్కులు కూడా సాధించుకోలేని పరిస్థితుల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎన్నికైన సింగరేణి సీఅండ్ ఎండి కి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పైన రెప్రెటేషన్ ఇచ్చి రావాల్సిన హక్కులని కోల్పోయిన హక్కులని సరిచేసి తగిన న్యాయం చేయాలని అదేవిధంగా 18 రోజుల సమ్మె కాలంలో వారికి ఒప్పుకున్న 12 డిమాండ్లు కూడా నెరవేర్చకుండా యజమాన్యం అన్యాయం చేశారని సింగరేణి ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు జీతాలు పెంచాలని బెల్టు క్లీనింగ్ సెల్ఫీ కింగ్ నర్సరీ పార్కు సివిల్ సివిక్ తో పాటు ఓబి కాంట్రాక్టు కార్మికులకు కూడా జీతాలు తక్కువ తీసుకోవడం తక్కువ తీసుకోవడం ఉద్యోగ భద్రత లేకపోవడం బయట నుండి వచ్చి నా డ్రైవర్స్ ని పూర్తిస్థాయిలో వారిని ఉపయోగించుకోవడం లోకల్ వారిని టెస్ట్ లో ఫెయిల్ చేయడం హెల్పర్స్ ని కూడా ఎవరు తీసుకోకుండా ఇబ్బందులు పెట్టడం, బెదిరింపులకు గురి చేస్తున్న ఓబి యజమాన్యానిపైన తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన సీఅండ్ ఎండి సానుకూలంగా స్పందించి త్వరలోనే సింగరేణి కార్మికులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని చెప్పారు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తెలపడం జరిగింది.

వాహనాల తనిఖీలు

టీ మీడియా, జనవరి 6, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్పోస్ట్ వద్ద శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని మరియు హెల్మెట్,తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ లేకుంటే ఏదైనా వాహన ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాహనదారులను హెచ్చరించారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించు కోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ప్రసాద్, రసూల్, శివానంద్, పాల్గొన్నారు.

గత పాలకులు ఎవరూ ఉలికి పడొద్దు

- అర్హులైన ప్రజాలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

టీ మీడియా, జనవరి 6, రేవల్లి :

మండల కేంద్రంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మండలానికి వచ్చిన ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తన విజయానికి 670 ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించిన రేవల్లి మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత 48 గంటల్లోనే 6 గ్యారంటీ పథకాలలో రెండు పథకాలు అమలు చేశామని, మిగిలిన గ్యారంటీలను మూడు నెలల్లోనే పూర్తిగా అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం వారు అందరికీ దరఖాస్తు ఫారంలు అందజేస్తారని గ్రామ ప్రజలందరూ తొందర లేకుండా దరఖాస్తు చేసుకోవాలని, ఇది ఇందిరమ్మ రాజ్యమని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎవరి మాటలు నమ్మవద్దని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీలలో ఉన్న మహాలక్ష్మి పథకం ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు ఈ నెలాఖరులోగా అమలు చేస్తామని అన్నారు. వీటితోపాటు చేయుత పథకం, రైతు భరోసా పథకం, అమలు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మొదట ఇల్లు లేని పేదలకు, తర్వాత రేకుల ఇల్లు ఉన్న వారికి, తర్వాత మట్టి మిద్దెలు ఉన్న ఇండ్లకు ప్రాధాన్యత ఇస్తూ అందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల నిర్మాణం చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. సంక్రాంతి పండుగ లోపు అన్ని గ్యారంటీలకు సంబంధించిన ప్రక్రియ పూర్తవుతుందని, సంక్రాంతి తర్వాత ఇండ్ల నిర్మాణ ప్రక్రియ ప్రారంభిస్తామని వాటికి సంబంధించిన నియమ నిబంధనలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తారని అన్నారు. ఆ పైన మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ బిడ్డగా మేఘా రెడ్డి మీకు అండగా ఉన్నారని, ఎవరు భయపడవద్దని అందరికీ అన్ని పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. గొర్రెల పంపిణీ పథకంలో దరఖాస్తు చేసుకున్నా వారికి తిరిగి వారి డబ్బులు వారికి ఇప్పించే బాధ్యత మేఘా రెడ్డిదే అని, అది ఒక మోసపూరితమైన పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, తహసిల్దార్ లక్ష్మీదేవి, స్పెషల్ ఆఫీసర్ దేశ నాయక్, గ్రామ సర్పంచ్ గౌతమి, జెడ్పిటిసి భీమన్న, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, ఎంపీటీసీ అంజనమ్మ, కోఆప్షన్ సభ్యులు కాజా, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సత్యశీల రెడ్డి, మండల ప్రెసిడెంట్ వాడల పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మరిన్ని డంప్ యార్డులు

- సిఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, జనవరి 6,హైదరాబాద్:

చుట్టూ నాలుగువైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ డంప్ యార్డుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికంతటికి జవహర్ నగర్ లో ఒకే డంప్ యార్డు వున్నది. ప్రతి రోజు సుమారు 8వేల టన్నుల చెత్తను జవహర్ నగర్ డంప్ యార్డుకు చేరవేయడం జరుగుతున్నది. డంప్ యార్డ్ వల్ల వాయు కాలుష్యం, చెడువాసన వంటి వాటితో చుట్టు ప్రక్కల వుండే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కాలుష్యాన్ని తగ్గించే విధంగా సిటీకి దూరంగా గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంప్ యార్డు సైట్ లను పరిశీలించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. చెత్త ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని, ఇందుకు గాను టిఎస్ఎస్పీడీసిఎల్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చెత్తను సాధ్యమైనంతవరకు రీసైకిల్ చేయాలని అన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలందిస్తామన్నారు.

మెట్రో రైల్

సీఐఐ ప్రతినిధుల సమావేశంలో మెట్రో రైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టతను ఇచ్చారు. గతంలో గచ్చిబోలి %--% ఎయిర్ పోర్టు వరకు 32కిలోమీటర్ల మేర ప్రణాళికలు రూపొందించారని, దానివల్ల సామాన్య జనాలకు పెద్దగా ఉపయోగం లేదన్నారు. గచ్చిబౌలి, జూబ్లిహిల్స్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో అధికంగా ధనికులు వుండటం వల్ల వారు ఎక్కువగా స్వంత వాహనాలు వాడుతున్నారని అన్నారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ %--% ఫలక్ నుమా - ఏయిర్ పోర్టు రూట్, ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టు రూట్ ను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు వున్నాయని అన్నారు. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళుతుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు ఎయిర్ పోర్టుకు వెళ్లి సెండాఫ్ ఇస్తుంటారని అందుకే ఈ రూట్ చాలా ఉపయోగకరంగా వుంటుందని సిఎం అభిప్రాయపడ్డారు.

మూసీ నది పరీవాహక ప్రాంతం

మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని తొలిదశలో 55 కిలోమీటర్ల మేర మెట్రో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రింగ్ రోడ్ టూ రింగ్ రోడ్ మొత్తం ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సీఎం అన్నారు.

మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో ఐకానిక్ డిజైన్లలతో అమ్యూజ్ మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఎరియా, షాపింగ్ మాల్స్ లతో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రాత్మక కట్టడాలయిన చార్మినార్, గొల్కొండ, సెవెన్ టూంబ్స్, తారామతి బారాదరి వంటి వాటిని అనసంధానిస్తూ ఒక టూరిజం సర్క్యూట్ ను రూపొందించాలని సూచించారు.

ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పిపిపి మోడల్ లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి సమయం ఆహ్లాదకరంగా గడిపేందుకు సౌకర్యాలు కల్పించేందుకు పరిశీలించాలన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో చెక్ డ్యాములను నిర్మించి వాటర్ ఫౌంటెన్స్, వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫైవ్ స్టార్ హొటల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకారమందిస్తుందని అన్నారు.

ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ

- పెద్దపెల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 6, పెద్దపల్లి:

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని, లాలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన" కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజాపాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేవసేన మరియు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మరియు అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అర్హులైన ప్రజలందరి నుంచి దరఖాస్తులను స్వీకరించి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతర ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాపాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి దేవసేన కి, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కి, అదనపు కలెక్టర్ అరుణ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ,ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ రావడం చాలా సంతోషం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయడం అలాగే ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు వరకు పెంపు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం తో పాటు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగు హామీలను అమలు చేయాల్సి ఉండగా దీనికోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అయితే ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలనలో భాగంగా 10 రోజులుగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు దరఖాస్తులు చేసుకొని సామాన్య ప్రజలు నేడు చివరి రోజు కావడంతో దరఖాస్తులు చేసుకోవాలని సూచిస్తున్నారు.ప్రజా పాలనలో ప్రతి 4 నెలలకోసారి దరఖాస్తు చేసుకోవచ్చు పథకాల లబ్ధి పొందొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

టీ మీడియా, జనవరి 6, గోదావరిఖని :

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సమావేశంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వంలో ఉన్న బి.ఆర్.స్. ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి ఎక్కడ కూడా నెరవేర్చలేదని కేవలం మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఇవాళ ప్రజలంతా ఇట్టి విషయాలను గమనించే కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం కట్టబెట్టారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు మహాలక్ష్మి పథకము,ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భీమా అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మిగిలిన నాలుగు గ్యారెంటులను రాబోయే వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని అలాగే ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థిక భారంతో బాధపడకుండా ఉండేందుకు ఆడపిల్లకు పెళ్లి చేసిన సందర్భంలో త్వరలోనే కళ్యాణ లక్ష్మి పథకం కింద షాదీ ముబారక్ పథకం కింద 1లక్ష రూ"ల తో పాటు ఒక తులం బంగారం అందజేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు రామగుండం తహసిల్దార్ అలాగే పాలకుర్తి మండల తహసిల్దార్,ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద 202 చెక్కులు అందజేయడం జరిగినది, కళ్యాణ లక్ష్మి పథకం కింద అందించే 1,00,116/- రూపాయలతో మొత్తం చెక్కుల విలువ సుమారుగా 2,02,23,432/- రెండు కోట్ల రెండు లక్షల 23 వేల 432 రూపాయలు అందజేయడం జరిగినది.లబ్ధిదారులకు భోజన వసతి ఏర్పాటు చేసి స్వయంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్స్,బీసీ సెల్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు మహిళా విభాగం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు అలాగే లబ్ధిదారులతో పాటు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు సేవకుడిగా పని చేస్తా

- అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తాం
- మధిర అంటే నాకు ప్రాణం

టీ మీడియా, జనవరి 6, మధిర :

ప్రజలు ఇచ్చిన అధికారంతో విర్ర వీగకుండా వెన్నులో భయం పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు సేవకుడిగా పని చేసి అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాత్రి మధిర నియోజకవర్గ కేంద్రంలోని రెడ్డి గార్డెన్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పక్షాల పార్టీల నాయకులు శాలువాలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. రాష్ట్ర ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తానని హామీ ఇచ్చారు. 10 ఏండ్లు పరిపాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధోగతి పాలు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పని చేస్తానని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల 1.10 లక్షల కోట్ల రూపాయల రుణాలతో ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కావలసిన మార్గాలు అన్వేషణ చేస్తున్నట్లు చెప్పారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థను బతికించుకొని వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ ఉద్యోగులకు రెండవ తారీఖున జీతాలు ఇచ్చిన ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్ర అప్పుల పాలైనప్పటికీ తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమించి సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు.

మధిర అంటే నాకు ప్రాణం

రాజకీయంగా జన్మనిచ్చినటువంటి మధిర నియోజకవర్గం అంటే నాకు ప్రాణమని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించి పని చేస్తానని భట్టి విక్రమార్క చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట చేసిన పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది అంటే మధిర ప్రజలు ఇచ్చిన శక్తి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడానికి ఉపయోగపడింది అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా, వేదింపులకు, బెదిరింపులకు భయపడకుండా పది సంవత్సరాలు కడుపులో పెట్టుకొని చూసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పారు. మధిర అభివృద్ధి కోసం ఓట్లు వేసి ఆశీర్వదించిన పెద్దలకు, మొట్ట మొదటిసారి ఓటు వచ్చి అభివృద్ధికే పట్టం కట్టిన యువతీ యువకులు అందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కావలసిన ప్రణాళికలు తయారుచేసి నియోజకవర్గం లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రతి మండలంలో ఇంగ్లీష్ మీడియం లో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న కలలను నిజం చేయడంతో పాటు వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కంకణ బద్ధులమై పనిచేస్తామని హామీ ఇచ్చారు.



ఆదిత్య ఎల్-1 ప్రయోగం గ్రాండ్ సక్సెస్

టీ మీడియా, జనవరి 6, బెంగళూర్:

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో చరిత్ర సృష్టించింది. భారతదేశ తొలి సోలార్ మిషన్ విజయవంతమైంది. తొలి ప్రయతంలోనే సోలార్ మిషన్ విజయవంతంగా నిర్వహించిన రెండో దేశంగా నిలిచింది. ఆదిత్య ఎల్-1 శాటిలైట్‌ను ఇస్రో శనివారం విజయవంతంగా హాలో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ 2న నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య ఎల్-1 127 రోజులపాటు సుదీర్ఘంగా ప్రయాణించి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉన్న గమ్యస్థానానికి శుక్రవారం చేరింది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇస్రో మరోసారి థ్రస్టర్లను మండించి హాలో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. ఇక్కడి నుంచే సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. భూమి నుంచి దాదాపు 1.5 మిలియన్ కిమీ దూరంలో ఉన్న మొదటి సూర్య-భూమి లాగ్రాంజియన్ పాయింట్ (%హ%1) చుట్టూ ఉన్న హాలో కక్ష్య నుంచి సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపుతుంది. లాగ్రాంజ్ పాయింట్ భూమి-సూర్యుని మధ్య గురుత్వాకర్షణ సమానంగా ఉంటుంది. దాంతో ఇక్కడి నుంచే పరిశోధనలు చేపట్టేందుకు ఇస్రో మిషన్‌ను చేపట్టింది. విజయవంతంగా ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపట్టిన అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు.

ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్లిన అయ్యప్ప స్వాములు

టీ మీడియా, జనవరి 6, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు నియమ నిబంధనలతో మాలలు వేసి ఉపవాసాలు ఉంటూ 41 రోజుల పాటు కఠోర దీక్షలను చేపట్టారు.వారు చేపట్టిన అయ్యప్ప దీక్షలు 41రోజులు ముగియడంతో శనివారం అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు చంద్రగిరి లక్ష్మణ్, నల్లగొండ నర్సింగ్ గౌడ్ లు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు వేదాంతం పురుషోత్తమాచార్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తదనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార కార్యదర్శి దండు సదానందం, కమిటీ సభ